## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించండి

లంగర్‌హౌస్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ సి.ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పాఠశాలలో పర్యటించారు. . నీటి సరఫరా సరిగా లేదని, అపరిశుభ్ర వాతావరణం ఉందని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. స్పందించిన మాజీ కార్పొరేటర్ వినతి పత్రాన్ని వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనా రెడ్డి, నాయకులు బాల ప్రసాద్ తివారి, వినేశ్ సింగ్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, మార్చి 12**

## పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం

దేవాదాయ ధర్మాదాయ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ పి.శ్రావణ్‌కుమార్ 9న నిర్వహించిన రాష్ట్రస్థాయి 65 కేజీల విభాగం పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకం సాధించారు. మంగళవారం శ్రావణ్‌కుమార్‌ను దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్ అభినందించారు.

**- సుల్తాన్‌బజార్, మార్చి 12**

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



ఫ్రెండ్స్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

గోల్నాక అశోక్‌నగర్‌లో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలసి డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ముషీరాబాద్, మార్చి12 : రాజకీయాలకు అతీతంగా ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. మంగళవారం ముషీరాబాద్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీ, కళాధర్‌నగర్‌లలో రూ. 24 లక్షల వ్యయంతో చేపట్టనున్న పార్కు అభివృద్ధి, రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఎం. సుప్రియా నవీన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బస్తీలు, కాలనీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్–15 డిప్యూటీ ఈఈ గీత, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, కొండా శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, శోభ, ఎయిర్‌టెల్ రాజు, టెంట్ హౌస్ శ్రీనివాస్, మీడియా సెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, బీజేపీ నాయకులు ఎం.నవీన్‌గౌడ్, బద్రినారాయణ, అనిల్ పాల్గొన్నారు.

### డ్రైనేజీ వ్యవస్థ సమూల ప్రక్షాలన

గోల్నాక, మార్చి 12 : భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాలన చేస్తున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో రూ.10 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్నపైపులైన్ పనులను కార్పొరేటర్ దూసరిలావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మౌలిక వసుతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రహదారుల అభివృద్ధి, పుత్‌పాత్‌ల సుందరీకరణం చేస్తున్నామన్నారు. బస్తీలో పాదయాత్ర చేస్తూ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

చిక్కడపల్లి, మార్చి 12 : కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ డి.చెన్నప్ప అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో కామర్స్ విభాగం తరపున రిసర్చ్ మెథడాలజీలో భాగంగా ' ఏ వర్క్‌షాప్ ఆన్ హౌటూ ప్రిపేర్ ప్రాజెక్ట్ ' పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ చెన్నప్ప మాట్లాడుతూ..కామర్స్ విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయని, దేశ విదేశాల్లో కంపెనీల్లో అవకాశాలు లభిస్తున్నాయని సూచించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ రిషికాంత్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ పాల్గొన్నారు.

## నేడు నో స్మోకింగ్ డే

అబిడ్స్, మార్చి12 : నో స్మోకింగ్ డేను పురస్కరించుకొని తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ అధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ధూమపానంతో యుక్త వయసులోనే ఊపిరి సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని దానివల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాల నుంచి యువతను కాపాడడమే తమ ప్రయత్నమన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు వి. కార్తీక్, ఆయుర్వేదిక్ వైద్యులు హెచ్. చంద్రమౌళి, వైద్య నిపుణులు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేడు బూర్గుల, రావిచెట్టు రంగారావు జయంతి

తెలుగు యూనివర్సిటీ, మార్చి 12. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు 121వ జయంతి, భాషా నిలయం వ్యవస్థాపక కార్యదర్శి రావిచెట్టు రంగారావు 147వ జయంతిని బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉదయవర్లు మంగళవారం తెలిపారు. బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారాన్ని ఓయూ పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ వి. కిషన్‌రావుకు, రావిచెట్టు రంగారావు తెలుగు భాషా వికాస పురస్కారాన్ని సుప్రసిద్ధ రచయిత అంపశయ్య నవీన్‌కు ప్రదదానం చేయనున్నట్లు వెల్లడించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అధ్యక్షతన జరగనున్న ఈ సభలోశాసన మండలి సభ్యులు సురభి వాణీదేవి, కాళోజీ అవార్డు గ్రహీతల డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్, సాహితీవేత్తలు డాక్టర్ వెలుదండ నిత్యానంద రావు పాల్గొంటారన్నారు.



మేరు కులస్తుల సమస్యలు గుర్తించి పరిష్కరించాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన మేరు యువజన సంఘం ప్రతినిధులు పొల్కం వినయ్ రాజ్, తదితరులు. – అబిడ్స్, మార్చి 12

## యాదవ, కుర్మ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

యాదవ – కుర్మ కులస్తుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ కేబినెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మంత్రి మండలికి పీసీసీ నాయకులు డాక్టర్ చరణ్ కౌశిక్ యాదవ్, గౌరీ సతీశ్, వేణు గోపాల్ యాదవ్, రాకేశ్ యాదవ్, జగన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

**- అబిడ్స్, మార్చి12**

# బీసీలను మోసం చేస్తున్నపార్టీలను ఓడించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బంగు ప్రసాద్ గౌడ్

చిక్కడపల్లి, మార్చి 12 : బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బంగు ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ లోగోను ఆవిష్కరించారు. ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్, బీజేపీలు దేశంలో సగం జనాభా ఉన్న బీసీల అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి భూపాల్, కోశాధికారి బోంపల్లి మధు, ఉపాధ్యక్షుడు షేక్ అమూనుద్దీన్, సుంకర్ లింగారెడ్డి, కార్యదర్శులు రాకేశ్‌నాయక్, శ్రీలత విఠల్ పాల్గొన్నారు.

విద్యానగర్ వివేకానంద డిగ్రీ కళాశాలలో పలువురు అధ్యాపకులు రచించిన భౌతిక శాస్త్రం పుస్తకావిష్కరణ సభ జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. విభిన్న అంశాలతో రూపొందించిన భౌతిక శాస్త్రం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పుస్తకాన్ని రూపొందించిన అధ్యాపకులు డాక్టర్ ఆంజేయులు, జె.చిన్నబాబు, అనితా అబ్రహం, బంగ్లా భారతిని సన్మానించారు. కార్యక్రమంలో జె.భారతి, ఎం.సంగీత, నాగమణి, రవిప్రసాద్, డాక్టర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. **- ముషీరాబాద్, మార్చి 12**

## క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్ సూచించారు. మంగళవారం కవాడిగూడ భీమా మైదాన్ సమీపంలోని శ్రీ సాయిరాం హైస్కూల్ 43వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ జి.రచనశ్రీలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కరస్పాండెంట్ కె.ప్రమీల, వ్యవస్థాపకులు, కార్యదర్శి కె.నర్సింహాగౌడ్, ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, డైరెక్టర్ కె.సిద్ధార్థ్, కల్యాణ్ తోపాటు బండమైసమ్య వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. **- కవాడిగూడ**

## ఓపెన్ జిమ్ ప్రారంభం

నల్లకుంట డివిజన్ టీఆర్టీలోని మణెమ్మ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ వై.అమృతతో కలిసి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణా యాదవ్, కన్వీనర్ శ్యామ్‌రాజు, నాయకులు బుచ్చిరెడ్డి, మహేశ్, అజయ్‌కుమార్, ఎస్.నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌కుమార్, మధుసూదన్, శివకుమార్, బి.సురేశ్‌యాదవ్ పాల్గొన్నారు. **– అంబర్‌పేట, మార్చి 12**

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ,మార్చి 12 : ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. రహమత్‌బాగ్, విక్రంనగర్‌లో ఫిట్‌నెస్ జిమ్, ఇందిరానగర్‌లో పవర్‌బోర్‌ను మంగళవారం కేంద్రమంత్రి, కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణయాదవ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కన్నె రమేశ్‌యాదవ్, కృష్ణకుమార్,సుభాశ్‌పటేల్, క్షీర్‌సాగర్, నర్సింగ్‌రావు,అశోక్ కులకర్ణి, భీంరాజ్, సంతోష్, లావణ్య, తార, రమాదేవి, రవి యాదవ్ పాల్గొన్నారు.

## ముషీరాబాద్ అభివృద్ధికి కృషి

ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, మార్చి 12 : ముషీరాబాద్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ లోని స్ట్రీట్ నం.4 ఓపెన్ జిమ్, అశోక్ కల్చరల్ కమ్యూనిటీ హాల్‌లో ఫర్నిచర్‌ను సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేశారు. మంగళవారం రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పూస రాజు, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్, ఎ.వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, రామేశ్ రామ, శ్రీనివాస్ యాదవ్, టి.గోపాల్, వీఎస్‌టీ రాజు, ఆకుల సురేందర్, అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామమూర్తి పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

పీఎస్‌లో రౌడీషీటర్లుగా నమోదై ఉన్న వారితో పాటు సమాజంపై బాధ్యత లేకుండా తిరిగే వారు నడవడిక మార్చుకోవడంతో పాటు క్రమశిక్షణతో జీవించాలని టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ ఏ. రాములు అన్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన రాములు రౌడీ షీటర్లను పిలిపించి పోలీసులకు అందుబాటులో ఉండాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన వద్దని హెచ్చరించారు. **- కార్వాన్, మార్చి 12**

## పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంగళవారం దారుస్సలాంలో చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**- కార్వాన్, మార్చి 12**

## షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మెహిదీపట్నం, మార్చి 12 : ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం ఆసిఫ్‌నగర్ మండలం పరిధిలో మంజూరైన 123 షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.

వివిధ డివిజన్లలోని 265 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ దారుస్సలాంలోని ఎంఐఎం ప్రధాన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు ఎండీ.మూసా, జాఫర్‌ఖాన్, సర్వరాజ్ సిద్ధిఖీ, ఆరిఫ్ రిజ్వాన్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, మార్చి 12**

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

ఒక స్టేషన్–ఒక ఉత్పత్తి, రైల్వే కోచ్ రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న డీఆర్ఎం లోకేశ్ విష్ణోయ్,అధికారులు

కాచిగూడ,మార్చి 12: రైల్వే ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ డివిజన్ డీఆర్ఎం లోకేశ్ విష్ణోయ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లోని ఒక స్టేషన్ – ఒక ఉత్పత్తి, అదేవిధంగా రైల్వే కోచ్ రెస్టారెంట్‌ను వర్చువల్ ద్వారా ప్రారంభించారు. అనంతరం వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం లోకేశ్‌విష్ణయ్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఉపయోగకరమైన సేవలను చేరువాలోకి తీసుకురావాలని సూచించారు. కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి 105 రైళ్లల్లో నిత్యం వివిధ ప్రాంతాలకు రోజుకు 50–60 వేల మంది ప్రయాణిస్తుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ డీఎస్‌సీఎస్ అనుప్‌కుమార్ సుక్లా, డీఈఎన్ విష్టుచౌదరి, ఏడీఎంవోఎస్ ప్రణయవాణి, స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ, హైదరాబాద్ పీఆర్ఐ శైలెందర్ కుమార్, స్టేషన్ మేనేజర్ మీనా, టి.బాబు, కె.భాగ్యం, కె.గోవిందర్‌రావు, జీ.వి.రావు, రాము, సీహెచ్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

శ్రీసాయిచంద్ర ఎడ్యుకేషన్, కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 13న రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో దివ్యాంగులు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు మాదారి తిరుపతి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ విచ్చేయనున్నారని తెలిపారు. అనంతరం దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. **- రవీంద్రభారతి, మార్చి 12**

మహిళల స్వయం ఉపాధి కోసం తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో కవాడిగూడలో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. వివిధ మహిళా సంఘాల నుంచి 30 మంది సభ్యులు పాల్గొన్నారు. **- కవాడిగూడ, మార్చి 12**

## ఆరెకటికల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

కాచిగూడ, మార్చి 12: ఆరె కటికల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. మాజీ ఫ్లోర్‌లీడర్ ఎస్.గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేక్‌కు అభినందన సభను నింబోలిఅడ్డా ఏకే భవన్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఆరేకటికలను బీసీ 'డి' నుంచి బీసీ 'ఎ'లోకి మార్చడానికి సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాచిగూడ, జియాగూడ, బోయిగూడ, గౌలిపుర కబేళాలపై ఆధారపడి జీవిస్తున్న ఆరెకటికల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్‌చందర్‌జీ, రమేశ్‌కుమార్, పూల్‌దండి నర్సింగ్‌రావు, టి.నర్సింగ్, శశింద్ర, యశ్వంత్‌రావు,టి.కృష్ణ పాల్గొన్నారు.

చిక్కడపల్లి, మార్చి 12 : తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం ఆధ్వర్యంలో సీఎంరేవంత్ రెడ్డి ఉద్యమకారుల కృతజ్ఞత సభను నిర్వహించారు. ఎమ్మెల్యే జి.వివేకానంద్ స్వామి మాట్లాడుతూ.. సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఫోరం ప్రధాన కార్యదర్శి పి. సురేందర్ రెడ్డి, కన్వీనర్ అయిలమ్మ యాదవ్, వెంకటేశ్ గౌడ్, జంగా సుదర్శన్, కొతం వీరస్వామి, ఓరిగంటి ఆనంద్, కోళ్ల జనార్ధన్, చిలుకూరి అఖిలేశ్, నర్సింహారెడ్డి, పి.జ్యోతి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై వక్ఫ్ అధికారుల చర్యలు

### గేట్లకు తాళం.. కొద్ది సేపటికే పగలగొట్టిన నిర్మాణదారులు

ప్రధాన గేటుకు తాళంతో పాటు సీజ్ చేసి వెళుతున్న వక్ఫ్ బోర్డు అధికారులు

కార్వాన్, మార్చి12 : తాళ్లగడ్డలోని ప్రధాన రోడ్డులో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో కొందరు నాయకులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన విషయంలో వక్ఫ్ బోర్డు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. నిర్మాణాలు ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్న క్రమంలో పలు దఫాలు ఇటు ఆసిఫ్ నగర్ రెవెన్యూ అధికారులు, అటు వక్ఫ్ బోర్డు అధికారులు ఈ ప్రభుత్వ స్థలంలోని నిర్మాణాలను పరిశీలించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పలు దఫాలులుగా వచ్చిన వక్ఫ్ బోర్డు అధికారులు మంగళవారం స్థల నిర్మాణానికి ఏర్పాటు చేసిన ప్రధాన గేటుకు తాళం వేయడంతో పాటు తాళానికి సీల్ వేశారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకొని ఈ విషయమై స్థలానికి సంబంధించిన వివరాలను వక్ఫ్ అధికారులను ప్రశ్నించగా ఎలాంటి సమాధానం చెప్పలేదు. పైగా గేటుకు తాళం, సీజ్ వేసిన అనంతరం గేటుకు నోటీస్ బోర్డును అతికించేందుకు సిద్ధమయ్యారు. అయితే నోటీసులు అంటించకుండానే వెనుతిరిగి వెళ్లి పోయారు. అయితే.. అక్రమ నిర్మాణదారులు సీల్‌ను తొలగించి తాళాన్ని విరగ్గొట్టి దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారు.

## సేవాగుణం అలవర్చుకోవాలి

ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్ బాబు ఆధ్వర్యంలో గాంధీనగర్ జవహర్‌నగర్ ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అంజన్‌కుమార్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిషేక్ కెనెడీ, జయేందర్ బాబు, శీలం సత్యనారాయణ, గుర్రం శంకర్, జానకి సుధాకర్, మారిశెట్టి నర్సింగ్ రావు, సురేశ్ యాదవ్ పాల్గొన్నారు. **- చిక్కడపల్లి, మార్చి 12**

## బెంగళూర్ రైల్లో దొంగతనం

కాచిగూడ, మార్చి 12: బెంగళూర్ రైల్లోని ప్రయాణిరాలి బంగారు ఆభరణాలు, నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మణికొండకు చెందిన సంజయ్‌కుమార్ మిట్టల్ కూతురు పర్చి మిట్టల్ బెంగళూర్ నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వచ్చి బ్యాగును చూసుకునేసరికి అందులోని 10 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2 వేలు కన్పించలేదు. మంగళవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ పూర్ణచందర్ తెలిపారు.

## చెంగల్‌పట్టు రైల్లో స్నాచింగ్

కాచిగూడ,మార్చి 12 : చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న మహిళ మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తులు బంగారు గొలుసును తస్కరించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడకు చెందిన వెంకట సుబ్రమణ్యం సతీమణి బంధ సత్యవాణి తిరుపతి నుంచి భర్తతో కలిసి చెంగల్‌పట్టు రైల్లో కాచిగూడకు వస్తున్నది. మార్గమధ్య కర్నూల్ రైల్వేస్టేషన్ క్రాసింగ్ సమీపంలోని గుర్తు తెలియని వ్యక్తులు బోగిలోకి వచ్చి ఆమె మెడలోని 7 తులాల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయాడు. మంగళవారం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వే స్టేషన్‌కు బదిలిచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ పూర్ణచందర్ తెలిపారు.

## వాహనదారులకు అవగాహన

వాహనదారులు పెండింగ్ చాలన్లను సకాలంలో చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నింబోలిఅడ్డాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చాలన్లు, హెల్మెట్ వాడకం, త్రిబుల్ రైడింగ్‌లపై అవగాహన కల్పించారు.

**- కాచిగూడ, మార్చి 12**